ప్రజాశక్తి
శుక్రవారం 20 జనవరి 2023 5
అనంతపురం

24న బీఫార్మసీ, ఫార్మాడీ సీట్లకు అడ్మిషన్లు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు అనుబంధ ఓటీపీఆర్‌ఐ కళాశాలలో మిగిలిన బీ.ఫార్మసీ, ఫార్మాడీ కన్వీనర్ కోటా సీట్లకు స్పాట్ అడ్మిషన్లను ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు జెఎన్‌టియు అడ్మిషన్స్ డైరెక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు జెఎన్‌టియు పరిపాలన భవనం అడ్మిషన్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఒరిజినల్ సరిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను కూడా తీసుకుని రావాలన్నారు. సీటు పొందే విద్యార్థులు ప్రాసెసింగ్, ట్యూషన్ ఫీజులను చెల్లించాల్సి ఉంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్ సీటు పొందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్‌కు అర్హులు కాదన్నారు. మరిన్ని వివరాల కోసం www.jntua.ac.in వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు.

చైతన్య పద్యం.. వేమన సాహిత్యం..!

వేమన విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రోజా, ఎమ్మెల్యేలు, జెడ్పీ ఛైర్‌పర్సన్, కలెక్టర్

- సామాజిక రుగ్మతలు పారదోలేలా రచనలు
- పిల్లలు అందరికీ వేమన పద్యాలు నేర్పాలి
- గాండ్లపెంటను శ్రీయోగి వేమన కటారుపల్లి మండలంగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన
- రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా
- కటారుపల్లిలో ఘనంగా వేమన జయంతి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గాండ్లపెంట

అనాటి సమాజంలో వేళ్లూనుకున్న సామాజిక రుగ్మతలు, అసమానతలను పారదోలి ప్రజలను చైతన్య వంతం చేసేలా మహాకవి యోగి వేమన తన సాహిత్యంతో పద్యాలు రచించారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా పేర్కొన్నారు. గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలోని వేమన సమాధి వద్ద శ్రీ యోగి వేమన రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. వేమన సమాధి, ఆలయాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు సిద్ధారెడ్డి, శంకర్ నారాయణ, కలెక్టర్ బసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ వేమన గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భావి తరాలకు స్ఫూర్తిగా వేమన సాహిత్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సంకల్పించారన్నారు. 350 సంవత్సరాల క్రితం మహాకవి వేమన పద్యాలు నేటికీ ఎంతో ప్రాచుర్యాన్ని పొందుతున్నాయంటే అందులోని గొప్పదనాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. అనాటి సమాజంలోని రుగ్మతలను పారదోలి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన పద్య రచన శైలితో యోగివేమన చైతన్యవంతం చేశారన్నారు. వేమన పద్యాల సారాంశాలను తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాలన్నారు. వేమన పద్యాలు లోక నీతులని, సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణమని తెలిపారు. సామాజిక, కుటుంబ వ్యవస్థల్లోని లోటుపాట్లు, సామాజిక అస్థవ్యస్థత, సామాజిక జీవనంలోని ప్రతి అంశం మీద వేమన పద్యాలు చెప్పారని వారు చెప్పారన్నారు. గాండ్లపెంట మండలాన్ని ఇకనుంచి శ్రీ యోగివేమన కటారుపల్లి మండలంగా నామకరణ చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు చెప్పారు. కటారుపల్లికి తారు రోడ్డు పనులకు టెండర్లు పిలిచామని, ఫిబ్రవరి మాసం నుంచి రోడ్డు పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ లోకకవి వేమన అన్నారు. వేమన రచనలు ఆంగ్ల, ఐరోపా భాషలలో అనువదించారన్నారు. కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ వేమన పద్యాలు వినని తెలుగు వారు లేరంటూ అతిశయోక్తి కాదన్నారు. ఆయన రాసిన ప్రతి పద్యం ఒక ఆణిముత్యం అని తెలిపారు. అనంతరం యోగి వేమన వంశస్తులు టి.వేమారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలను మంత్రి సన్మానించారు. ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో రెడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కాపు భారతి, ఎంపిపి జగన్, వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, టూరిజంశాఖ అధికారులు నాగేశ్వర్ రెడ్డి, డివిఎం.ఈశ్వరయ్య, తహశీల్దార్ రవి, ఎంపిడిఒ ఆంజనేయ, జెడ్పీటీసీ అమరావతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్.ఫయాజ్ అలీ, వైఎస్ ఎంపిపి గంగోజమ్మ, సర్పంచి గంగోజమ్మ రవీంద్ర నాయక్, యోగి వేమన రెడ్డి సంఘం ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వేమన ఆలయంలో గోడపై ఏర్పాటు చేసిన వేమన పద్యాలను చూస్తున్న మంత్రి రోజా

ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు అందరికీ ఈ నెల 17వ తేదీ నుంచి ప్రభుత్వం ముఖహాజరు నమోదును తప్పనిసరి చేసింది. ఉదయం 10 గంటలకు కార్యాలయానికి రాగానే ఆన్‌లైన్‌లో ముఖ హాజరు నమోదు వేయాలి. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో కూడా ముఖహాజరు నమోదు చేసి వెళ్లాలి. 10 గంటలు దాటితే ఆరోజు ఉద్యోగి విధులకు హాజరుకాలేదని భావించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిబంధనపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

అవస్థల ముఖహాజరు

- ఉద్యోగులకు ఫేస్‌యాప్ తప్పనిసరితో తిప్పలు
- ఉదయం, సాయంత్రం వేయాల్సిందే..
- కాంట్రాక్టు ఉద్యోగులు కూడా..
- పది గంటలు దాటితే గైర్హాజరు
- వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 1400 వేలకు పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో 41 వేలకుపైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రతి రోజూ వీరు కార్యాలయానికి వెళ్లగానే రిజిస్టర్‌లో సంతకాలు చేసేవారు. ప్రస్తుతం దీనికి అదనంగా ముఖ హాజరును ప్రభుత్వం తప్పని సరి చేసింది. ఉదయం 10 గంటల్లోపు ముఖహాజరులో వారి హాజరు నమోదు కావాలి. ఉద్యోగుల హాజరు నమోదు వివరాలు పరిశీలించే బాధ్యతను వేతనాలు చెల్లించే జిల్లా ఖజనా శాఖ కార్యాలయానికి అప్పగించారు. పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కూడా ముఖహాజరును నమోదు చేయించుకోవాలి. ముఖ హాజరును ఏపీ సెంటర్‌ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్, సర్వీసెస్ నిర్వహించనుంది. ప్రతి ఉద్యోగి తన ఆండ్రాయిడ్ ఫోన్లో మాత్రమే యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఉద్యోగులు పని చేసే కార్యాలయాలను సెంటర్ పాయింట్‌గా చేసుకుని ఆ పరిసరాల్లో 200 మీటర్లలోపు మాత్రమే యాప్ పని చేస్తుంది. ఫోన్లకు జియోట్యాగ్ అనుసంధానం చేసినందున ఆ ప్రాంతానికి దూరంగా ఉంటే యాప్ పని చేయదు. ఇలా ప్రతి రోజూ ఉద్యోగి వారి కార్యాలయానికి సమీపంలో ముఖ హాజరు నమోదు చేయాలి.

అనేక సమస్యలు... ఉద్యోగుల్లో టెన్షన్

ముఖ హాజరు వేసేందుకు అనేక సమస్యలు ఉన్నాయి. దీంతో ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రభుత్వం నిర్ణయించిన సమయం లోపు ముఖహాజరు వేయకుంటే ఆరోజు విధులకు ఆలస్యం అయినట్లు పరిగణిస్తారు. మూడు సార్లు ఆలస్యంగా వేస్తే ఒక సిఎల్ కింద పరగణిస్తారు. సాయంత్రం వేయకుంటే సగం రోజు మాత్రమే పని చేసినట్లు లెక్కలోకి వస్తుంది. ఈ హాజరు ఆధారంగానే వేతనాలు చెల్లింపులూ ఉంటాయి. మండల స్థాయిలో పనిచేసే ఎంపిడిఒలు, తహశీల్దార్లు, ఉపాధి సిబ్బంది, ఇంజినీరింగ్ తదితర విభాగాధికారులు ఎక్కువ శాతం క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సి ఉంది. వీరంతా ప్రతి రోజు వారు పనిచేసే కార్యాలయానికి వచ్చిన తరువాతనే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలి. సాయంత్రం కూడా తప్పని సరిగా కార్యాలయానికి రావాల్సి ఉంటుంది.

వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు

ఫేస్‌యాప్‌కు సంబంధించి సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కార్యాలయాలు ఉండే ఉద్యోగులకు మరింత సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. సాంకేతిక సమస్యల కారణంగా యాప్ పని చేయడం లేదు. గత మూడు రోజులుగా పలు చోట్ల ఉద్యోగులు యాప్ పని చేయక ఇబ్బందులు పడ్డారు. సాంకేతిక పరిజ్ఞానం తక్కువ ఉన్న ఉద్యోగులు మరింత అవస్థలు పడుతున్నారు. సమయానికి కార్యాలయానికి చేరుకోకున్నా, సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అయినా ఆరోజు విధులు నిర్వహించినా హాజరు నమోదు అవదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ముఖ హాజరును తప్పనిసరి చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులను ఇలా ఇబ్బందులకు గురి చేయడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఎస్ఎస్‌బిఎన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎస్‌ఎఫ్‌ఐ ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్ తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎస్ఎస్‌బిఎన్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు అజయ్ కుమార్, నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు సాయి రాహుల్, నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు గౌతమ్, రంజిత్ కుమార్, సోము శేఖర్, కమిటీ సభ్యులు చైతన్య, శ్రావణి, సువర్చలాదేవి, చరిత లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు రుషికేత్ రెడ్డి, సంజీవ్, నగర నాయకులు సంపత్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-గుత్తి

రైతులు పండించిన కందులను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి రైతు భరోసా కేంద్రాల్లో రైతులు ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వెళ్లి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కందికి గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ.6,600 నిర్ధారించినట్లు ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా రైతులు 4576 ఎకరాల్లో కంది పంటను సాగు చేశారన్నారు. కందులు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఎస్ 1 జిఒను రద్దు చేయాల్సిందే

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రవాణా రంగంలో వాహనాలపై 30 శాతం ట్యాక్స్ విధించేలా తీసుకొచ్చిన ఎంఎస్ 1 జిఒను తక్షణమే రద్దు చేయాలని మానవ హక్కుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రజాక్, గౌరవాధ్యక్షులు ఎ.శివ, వన్నూరప్ప డిమాండ్ చేశారు. గురువారం రుద్రంపేటలో లారీ గూడ్స్ స్టాండ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడ్స్ రవాణా రంగం కుదేలైన నేపథ్యంలో ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ట్యాక్స్‌లు పెంచి భారాలు మోపడం సరికాదన్నారు. 30 శాతం ట్యాక్స్ విధింపును ఉపసంహరించాలన్నారు. డీజిల్ ధరలు రాష్ట్రంలో తగ్గించాలన్నారు. జాతీయ రహదారుల్లో దారీ దోపిడీలు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు స్పందించి జాతీయ రహదారులల్లో లారీలు, డ్రైవర్‌లకు భద్రతా ప్రమాణాలు పెంపుదల చేయాలన్నారు. ఆర్‌టిఒ బార్డర్స్ తీసివేయాలన్నారు. గ్రీన్ టాక్స్‌లు తగ్గించాలన్నారు. గూడ్స్ రవాణా వాహనములకు క్వార్టర్లీ టాక్స్ పెంపుదలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలిసొచ్చే పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకుని లారీలతో ప్రధాన కూడళ్లలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు దాదాపీర్, హరినాథ్‌రెడ్డి, రామచంద్ర, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతతోపు, చేపల చెరువుకు వేలం పాట

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద చింత చెట్లకు, చెరువులో చేపల పెంపకానికి గురువారం వేలంపాట నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు తెలిపారు. చింత వేలంపాటను రూ.17300కు బొజ్జన్న, చేపల చెరువును రూ.12,500 లకు వన్నూరప్ప వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ వేలం ద్వారా సమకూరిన డబ్బును గ్రామ పంచాయతీ సాధారణ నిధులకు జమచేస్తామని కార్యదర్శి తెలిపారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిస్కమ్‌ల ఆదాయ లోటు ఎలా భర్తీ చేస్తారో స్పష్టం చేయాలి

- ఆ నెపంతో భారాలు మోపుతామంటే సహించేది లేదు
- ఎపి విద్యుత్ నియంత్రణ మండలి కార్యదర్శికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌లు తమ వార్షిక ఆదాయ అవసర నివేదికల ప్రకారం భారీ లోటు ఉందని, ఆ లోటును ఎలా భర్తీ చేస్తారో ప్రజలకు స్పష్టంగా తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలో నిర్వహించిన విద్యుత్ రెగ్యులరేటరీ కమిషన్ విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కార్యదర్శికి సిపిఎం ఆధ్వర్యంలో నివేదికను అందజేశారు. రాష్ట్రంలో మూడు డిస్కమ్‌లు ఆదాయం రూ.52,590 కోట్లు, విద్యుత్ ఛార్జీల ద్వారా రూ.697 కోట్లు సమకూర్చారని తెలిపారు. రూ.12,792 కోట్లు గ్యాప్ చూపించారు. ఈ గ్యాప్‌ను ఎలా ఏ విధంగా పూడ్చుకుంటాయో స్పష్టత ఇవ్వలేదన్నారు. డిస్కమ్‌లు మౌనం వహించడం పారదర్శకతకు తీరని ముప్పు అన్నారు. 2022-23లో 72,040 ఎంయు యూనిట్లు కాగా 2023-24లో రూ.76,774 ఎంయు.కి పెరుగుతుందని చూపారన్నారు. ఫిక్స్‌డ్ ఛార్జీల ఖర్చును గతంలో ఉన్న రూ.7,938 కోట్లను వచ్చే ఏడాది రూ.11,218 కోట్లకు పెరుగుతుందని పేర్కొన్నారని తెలిపారు. పరిమాణంలో 6.57 శాతం విద్యుత్ పెరుగుదలకు 41.32 శాతం ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపుదలను డిస్కమ్‌లు పేర్కొనడం సబబు కాదన్నారు. దానిని అనుమతించరాదని విజ్ఞప్తి చేశారు. సంప్రదాయేతర ఇందన వనరుల నుంచి విద్యుత్ కొనుగోలు వల్ల తీవ్ర ఇబ్బందులు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ అవసరాలను గరిష్టంగా రాష్ట్ర జెన్‌కో నుంచి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రంగ స్టేషన్స్ నుంచి కొనుగోలు చేయడం విజ్ఞతగా ఉంటుందన్నారు. హిందూజాకు బ్యాలెన్స్ పేమెంట్‌ల పేరిట ఒక్క రూపాయి కూడా ఇవ్వడాన్ని అనుమతించరాదన్నారు. వ్యవసాయ పంపుసెట్టుకు శ్రీకాకుళం జిల్లాలో ఐఆర్‌డిఎ మీటర్‌లను బిగించారన్నారు. ఆ అనుభవాన్ని అధ్యయనం చేసేందుకు ప్రయాస్ ఎనర్జీ గ్రూపునకు బాధ్యత అప్పగించారన్నారు. ఆ అధ్యయనం నివేదిక వివరాలను వెల్లడించకుండానే యావత్ రాష్ట్రంలోనూ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని 200 యూనిట్లు పైన వినియోగించే అన్ని కనెక్షన్లకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి మీడియా ద్వారా తెలియజేశారన్నారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయ పంప్పు సెట్లకు మీటర్లు పెట్టడానికి అధికారులు ప్రయత్నించడం సరికాదన్నారు. మీటర్ ఏర్పాటును రాప్తాడు, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తించాలని కోరారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో మూడేళ్లలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో 210 మంది మృతిచెందారన్నారు. హైఓల్టేజీ డిస్ట్రిబ్యూషన్ పథకం కింద ఎల్‌టీ విద్యుత్ తీగలను 11 కేవీ కి మార్చడం వల్ల లోడును తట్టుకోలేక తీగలు తెగిపడుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలపై ఉమ్మడి జిల్లాలోని 1,070 ఫీడర్ల పరిధిలో సర్వే నిర్వహించారని, ఈ నివేదికను బహిరంగపరచి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సర్వీస్ రూల్స్ ప్రకారం గ్రామాల్లో 650 సర్వీసులు, పట్టణాల్లో వెయ్యి సర్వీసులు ఒక ఉద్యోగి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో 55 లైన్‌మెన్‌లు, 308 ఎఎల్ఎంలు, 275 జెఎల్ఎంలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా టారిఫ్ పెంపు, స్లాబుల మార్పిడి, ఛార్జీలు, అదనపు డిపాజిట్‌లు తదితర రూపాల్లో వినియోగదారులపై భారాలు మోపారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ వ్యయం తగ్గినందున విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. 50 యూనిట్ల వరకు కనీస స్లాబును పునరుద్ధరించాలన్నారు. నివాసాలకు ఫిక్స్‌డ్ ఛార్జీలు రద్దు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ తరగతులకు 200 యూనిట్ల వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌కు కోతలు పెట్టడం సరికాన్నారు. ప్రాంతంతో నిమిత్తం లేకుండా అర్హత ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్ కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరిస్తారా..?

సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మునిరత్నం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి నగరపాలక సంస్థకు చెందిన కాంప్లెక్స్‌లో సొసైటీ ఆధ్వర్యంలో కళాశాల నిర్వహిస్తున్నాం. 30 ఏళ్ల పాటు లీజు అగ్రిమెంట్ కూడా ఉంది. గడువు పూర్తి కాకమునుపే కాంప్లెక్స్‌లో కళాశాల నిర్వహిస్తున్న గదులను కూల్చివేయడం సరికాదు. కళాశాల నిర్వహణకు సొసైటీకి అధికారాలు ఇస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పును దిక్కరిస్తే ఎలా'.. అంటూ సాయి మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మునిరత్నం ప్రశ్నించారు. గురువారం టవర్‌క్లాక్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లోని సొసైటీ కళాశాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని కాంప్లెక్స్‌లోని రెండవ అంతస్తులోని గదులను 33 సంవత్సరాల పాటు సాయి మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ 2007లో అద్దెకు తీసుకుందన్నారు. కళాశాల నిర్వహిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇంకా లీజు సమయం ముగియకుండానే కాంప్లెక్స్‌లోని గదులను డెమోలిస్ చేయాలనుకోవడం సరికాదన్నారు. కళాశాల నిర్వహణకు అన్ని నియమ నిబంధనల మేరకు భవనం, అద్దె డాక్యుమెంట్, తదతర పత్రాలు సమర్పించిన తరువాతనే అనుమతి వస్తుందన్నారు. ఇలా మధ్యలో డెమోలిస్ చేయడం సరికాదన్నారు. ఎంత మేరకు డెమోలిస్ చేస్తారన్నది కూడా స్పష్టంగా తెలపాలన్నారు. కోర్టులో వాజ్యం నడుస్తున్నప్పటికీ ఇలా డెమోలిస్ చేయడం అన్యాయంగా ఉందన్నారు. రూ.80 లక్షలు సొసైటీకి రావాల్సి ఉందన్నారు. పాలకులు మారినప్పుడల్లా కొత్త నిబంధనలు అమలు చేస్తామనడం సరికాదన్నారు. చట్టం ప్రకారం తమకు రావాల్సింది వచ్చే వరకు డెమోలిస్ చేయడానికి వీలు లేదన్నారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాదని మొండిగా వెళతామంటే వాటిపై కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మునిరత్నం

డ్రిప్ వినియోగంతో ఉపయోగం

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-శింగనమల, బుక్కరాయసముద్రం

నీటిని తోడే యంత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రైతులు పంటల సాగు నిమిత్తం ఆధునిక పద్ధతుల్లో డ్రిప్‌ను ఉపయోగిస్తే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన డ్రిప్ వినియోగం, రైతు ఉత్పత్తి కేంద్రాల పనితీరు పరిశీలనలో భాగంగా కలెక్టర్ గురువారం నాడు శింగనమల నియోజక వర్గంలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం గ్రామంలో డ్రిప్ లబ్ధిదారుల పొలాలను సందర్శించారు. అనంతరం శింగనమల మండల కేంద్రంలోని శ్రీ దొన రామేశ్వరస్వామి రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోటరీ పురం గ్రామానికి చెందిన రైతు మల్లేశ్ ప్రభుత్వం పంపిణీ చేసిన డ్రిప్పు, మోటార్ల సహాయంతో పండిస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. డ్రిప్పు ద్వారా ఎన్నడూ లేని విధంగా గత సీజన్‌లో మొక్క జొన్న పంట దిగుబడి సాధించగలిగానని రైతు తెలిపారు. జిల్లాలో భూగర్భ జల మట్టం పెరగడం వల్ల ఎండిపోయిన బోర్లు సైతం తిరిగి వినియోగించు కోగలుగుతున్నామన్నారు. నీటిలోని వ్యర్థ పదార్థాలను జల్లెడ పట్టడమే గాక పోషకాలను సైతం సులభంగా పంటకు అందించగలిగే మోటార్ పనితీరు గురించి స్థానిక రైతులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. శింగనమల మండల కేంద్రంలోని శ్రీ దొన రామేశ్వరస్వామి రైతు ఉత్పత్తిదారుల సేకరణ కేంద్రం నిర్వహణదారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకుని, ఉత్పత్తి సంఘాలుగా రైతులు ఏర్పడి ముందుకు వస్తే లాభసాటి వ్యవసాయం చేసేందుకు చక్కటి అవకాశాలు ఉన్నాయన్నారు. 75 శాతం సబ్సిడీతో కలెక్షన్ సెంటర్ల వంటి నిర్మాణాలకు సహకారం అందిస్తామన్నారు. రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడేలా చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ పీడీ ఫిరోజ్ ఖాన్, జిల్లా ఉద్యాన అధికారి రఘునాథ రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామి రెడ్డి, బుక్కరాయసముద్రం ఎంపీడీవో తేజోష్ణ, శింగనమల ఎంపీడీవో నిర్మల, మండల స్పెషల్ ఆఫీసర్ ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులు అమానుషం : ఐద్వా

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థలో మహిళా ఉద్యోగినులు, క్రీడాకారినులపై లైంగిక వేధింపులు చోటు చేసుకోవడం అమానుషమని, వేధింపులకు పాల్పడిన వారిని శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, రాజేశ్వరి డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులు చేస్తున్న అధికారులకి శాప్ అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోందన్నారు. క్రీడా కారులకు శిక్షణ ఇవ్వాల్సిన చోట మహిళా క్రీడాకారులు పురుష అధికారులకు లోబడి ఉండాలని వారు చెప్పినట్లు వినాలని మానసికంగా, శారీరకంగా ఒత్తిడి తీసుకొస్తుంటే దయనీయంగా ఉందన్నారు. కారకులైన వారిపై చర్యలు తీసుకునేందుకు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధం కోసం చేసిన చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర సంస్థలలో కూడా అంతర్గత విచారణ కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసిన చోట కాగితాలకు పరిమితం అవడం ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కల్పించక పోవడానికి దర్పణం అన్నారు. శాప్‌కు బాధ్యత వహిస్తున్నది ఒక ఐఎఎస్ అధికారి అన్నారు. ఆ అధికారిపైనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ డిపార్ట్మెంట్ నుంచి అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారానే విచారణ సవ్యంగా జరిగే అవకాశం ఉందన్నారు. బదిలీ చేసి, తక్షణం విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

In the Court of the Prl. District Judge:Anantapuramu
E.P.No.679/2022 in A.A. No.75/2017
Between:
Shriram City Union Finance Limited Kadiri Branch. Rep by its Authorized Signatory, C.Munisekhar ...D.Hr
And
G.Nagendra and another ...J.Drs

Notice to J.Dr No.1
J.Dr No.1: G.Nagendra S/o G.Pedda Nagendra, D.No.3-156, Kummaravandlapalli (V), Kadiri Mandal, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో 1వ జె.డిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:23-01-2023వ తేది ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జె.ఎల్.నరసింహులు, అడ్వకేటు
అనంతపురం.

IN THE COURT OF I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT-V AT BALLARI
MVC No.684/2021
Between:
Nutimadugu Peddanna ...Petitioner
And
Pavan Kumar Reddy. K. and another ...Respondents
To
Respondent No.1
Pavan Kumar Reddy.K @ Kashireddy Pavan Kumar Reddy S/o K.Ramalingeswara Reddy, Aged about 32 years, driver cum owner of the Lorry bearing Reg No.AP-02/TB-8739, R/o 3-1027-3, Gannevaripalli Colony, Tadipatri Rural, Anantapur-515411.

NOTICE

As, the above named petitioner have filed the above claim petition against you and another respondent under section 166 of Motor Vehicle Act for seeking compensation for the sustained grevious nature of fractures and injuries by the petitioner, which taken place on 07-03-2021 at about 5-50 p.m. Near Nallakatuva, NH-544DD road, outskirts of Atmakur village.

You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on 10-02-2023 at about 11.00 a.m., in the forenoon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.

Given under my hand and seal of the court on this 19th day of January, 2023.

(By Order of the Court)

(B.JAGANNATHA)
Advocate for the Petitioner.

In the Court of the Prl. District Judge:Anantapuramu
E.P.No.674/2022 in A.A. No.767/2021
Between:
Shriram City Union Finance Limited Branch-1, Anantapuramu. Rep by its Authorized Signatory, B.Anand ...D.Hr
And
K.Nagaveni and another ...J.Drs

Notice to J.Dr No.2
J.Dr No.2: K.Ramanjaneyulu S/o K.Nallappa, D.No.3/157/A, Old Kalluru, Kalluru, Garladinne (M), Anantapuramu Dist. Buss: MIlk Business

పై నెంబరు కేసులో 2వ జె.డిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:23-01-2023వ తేది ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

జె.ఎల్.నరసింహులు, అడ్వకేటు
అనంతపురం

In the Court of the Prl. District Judge:Anantapuramu
E.P.No.675/2022 in A.A. No.803/2021
Between:
Shriram City Union Finance Limited Branch-1, Anantapuramu. Rep by its Authorized Signatory, B.Anand ...D.Hr
And
S.Mohammad Mustafa and others ...J.Drs

Notice to J.Dr No.1 and 3
J.Dr No.1: S.Mohammad Mustafa S/o S.Anwar Basha, D.No.28/7/18, Hamali Colony, Anantapuramu Town, OCC:Corpentor Now:13-1-581, Yerranal Kottala, Anantapuramu.
J.Dr No.3: S.Makbull Basha S/o S.Anwar Basha, D.No.28/7/18, Hamali Colony, Anantapuramu, Buss'. Madeena Cafe, Raju Road, Anantapuramu.

పై నెంబరు కేసులో 1వ మరియు 3వ జె.డిఆర్ఎస్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:23-01-2023వ తేది ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

జె.ఎల్.నరసింహులు, అడ్వకేటు
అనంతపురం

In the Court of the Prl. District Judge:Anantapuramu
E.P.No.672/2022 in A.A. No.811/2021
Between:
Shriram City Union Finance Limited Branch-1, Anantapuramu. Rep by its Authorized Signatory, B.Anand ...D.Hr
And
P.Mahaboob Basha and others ...J.Drs

Notice to J.Dr No.1
J.Dr No.1: P.Mahaboob Basha S/o Moinuddin, D.No.28-5-762, Housing Board Colony, Anantapuramu OCC: Courier Boy in Blue Dart Couriers.

పై నెంబరు కేసులో 1వ జె.డిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:23-01-2023వ తేది ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జె.ఎల్.నరసింహులు, అడ్వకేటు
అనంతపురం.

సమస్యలను పరిష్కరించాలని ధర్నా

ఆకులు కట్టుకుని మునిసిపల్ కార్మికుల వినూత్న నిరసన

వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు ఆకులు కట్టుకుని, డబ్బులు మోగిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో గురువారం వినూత్న రీతిలో ధర్నా చేశారు. మునిసిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు నాగరాజు, నగర అధ్యక్షులు బండారు. ఎర్రిస్వామి, సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు శీనా, న్యూ టౌన్ నగర అధ్యక్షులు గురురాజా, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మిత్ర సంఘాల నాయకులు నల్లప్ప తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకవర్గాలు, అధికారులు మారినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్మికుల పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిందన్నారు. కరోనా సమయంలో కార్మికులందరూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించినా అధికారులు, ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారన్నారు. రెగ్యులర్ కార్మికులకు మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, జిపిఎఫ్ అకౌంట్స్ తెరవాలని, డిఎ, ఇంక్రిమెంట్స్ సరిగా ఇవ్వాలని, సరెండర్ లీవ్స్ ఇవ్వాలని, యూనిఫామ్, కుట్టు కూలి, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె, పనిముట్లు, రక్షణ పరికరాలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు బకాయి వేతనాలు, హెల్త్ అలవెన్స్ బకాయి ఇవ్వాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, మలేరియా, కోవిడ్, గార్బేజ్, క్లాప్ కార్మికులను అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ భాగ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సెక్షన్ నాయకులు మల్లి, రాయుడు, రామలక్ష్మి, సురేష్, మిత్ర సంఘాల నాయకులు వెంకటేష్, ముత్తురాజు, దేవరాజు, సర్దానమ్మ, మున్సిపల్ యూనియన్ నగర కోశాధికారి తిరుమలేశు, జిల్లా కోశాధికారి బత్తల. ఆదినారాయణ, మహిళా కన్వీనర్ మంత్రి వరలక్ష్మి, జిల్లా, నగర ఆఫీస్ బేరర్స్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

మీడియాతో మాట్లాడుతున్న పోతుల నాగరాజు

ప్రజాశక్తి-తాడిపత్రి

రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.36 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పశ్చిమ రాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తాడపత్రిలో పలువురు పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా జాబు క్యాలెండర్ విడుదల చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీని గాలికి వదిలేసారన్నారు. సిపిఎస్ రద్దు వాగ్దానాన్ని నెరవేర్చక పోగా కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. రానున్న శాసన మండలి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలన్నారు. నీతి, నిజాయతీ, నిస్వార్థంగా ప్రజల పక్షాన పనిచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా రెడ్డి, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్లు మంజూరు



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

పెద్దపప్పూరు మండలం పరిధిలోని చిన్నపప్పురు గ్రామంలోని అతిపురాతననమైన పప్పూరమ్మ ఆలయం అభివృద్ధికి రూ.1.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. గురువారం అభివృద్ధి పనుల కోసం ధ్రువీకరణ పత్రాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ.. పప్పూరమ్మ దేవాలయం ఏళ్లతరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్లు మంజూరు చేయించానని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాస్కర్‌రెడ్డి, బాబు, ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం మెంబర్ వేమనాథరెడ్డి, చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, ఉపాధ్యక్షులు రామయ్య, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి పోస్టర్లు విడుదల

ఉరవకొండ : పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 28వ తేది రథసప్తమిని పురస్కరించుకుని నాలుగు వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విజయ్‌కుమార్ తెలిపారు. సేవల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి కల్యాణోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. గురువారం దేవస్థానంలో ఈవో, అర్చకులు ద్వారాకనాథ్ స్వామి, మయూరం బాలాజీ స్వామి, సిబ్బంది రథసప్తమి కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఏమ్మా..సంక్షేమ పథకాలు అందుతున్నాయా..

మహిళలను అడిగి తెలుసుకున్న విప్ కాపు

బ్రోచర్‌ను అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-డి.హీరేహాల్

ఏమ్మా సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయా.. అంటూ ఎమ్మెల్యే, విప్ కాపు రామచంద్రారెడ్డి మహిళలను అడిగి తెలుసుకున్నారు. గురువారం డి.హిరేహాల్ మండలంలోని పాత హడగలి, దొడగట్ట గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ కాపు రామచంద్రారెడ్డి ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాదలూరు హనుమంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బోయ మల్లికార్జున, వైసీపీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి, నాగ, కళ్యాణ్ సురేష్, ఎంపీడీవో భాస్కర్‌బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అనంతపురం : వైసీపీ ప్రభుత్వానికి, సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నగరంలోని 41వ డివిజన్‌లో కార్పొరేటర్ గోగుల లక్ష్మిదేవి, డివిజన్ కన్వీనర్ రాధాకృష్ణతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరికీ వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే లోకేష్ పాదయాత్రపై స్పందించారు. ఆయన పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతపురం నియోజకవర్గంలో టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని.. అప్పటి ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్లు ఆధిపత్యపోరుతో కాలం వెళ్లదీశారన్నారు. తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, రానున్న ఎన్నికల్లోనూ వైసీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మొహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు, డైరెక్టర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : చిన్నపప్పూరు, చింతలపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం మెంబర్ వేమనాథరెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్ రెడ్డి, అశ్వర్థ నారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, చిన్నపప్పూరు బాబు, శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, హేమసుందర్ రెడ్డి, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, జూటూరు ఎంపిటిసి అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఉరవకొండ : విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలోని రెండవ సచివాలయం పరిధిలో గురువారం రెండవ రోజూ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, సర్పంచి సుశీల ఉమాశంకర్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జడ్పిటిసి హనుమంతు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ గోవిందరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బసన్న, నాయకులు భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో 'శ్రీ చైతన్య' విజయభేరి

మెడల్స్, సర్టిఫికెట్స్‌తో విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవెల్లో అనంతపురం జోన్‌కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా క్యాష్ ప్రైజ్, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారాని ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సిఅండ్ఎం బ్యాచ్ డేస్కాలర్ క్యాంపస్ నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.3 వేలు క్యాష్ ప్రైజ్ ముగ్గురు, రూ.2 వేలు క్యాష్ ప్రైజ్ నలుగురుకి, రూ.1000 క్యాష్ ప్రైజ్ 48 మంది మొత్తం 55 మంది విద్యార్థులు క్యాష్ ప్రైజ్ గెలుచుకుని రాష్ట్రంలోనే అనంతపురం జోన్‌ను ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. 405 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్ పొందరాని, 302 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సంపాదించారాని తెలియజేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, ఖలందర్, తబసుమ్, స్వరూప, కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, డీన్స్ శ్రీనివాసరెడ్డి, సిరాజుద్దీన్, సత్యనారాయణ, చంద్రమోహన్, ఎంఎస్ఎన్ అప్పలరెడ్డి, అప్పాల నాయుడు, ఓబిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి డాక్యుమెంట్ పోయినది

గుత్తి పట్టణంలోని చెర్లోపల్లి కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ జబ్బర్ కుమారుడైన షేక్ ఖలీల్‌కు సంబంధించిన ఇంటి లింక్ (305/2016) ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకొని జిరాక్స్ చేయించడానికి తీసుకెళ్తుండగా పోయినది. దొరికినవారు వెంటనే **సెల్:9182667585** నెంబరుకు ఫోన్ చేయగలరు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, (BEFORE THE ADDITIONAL DISTRICT JUDGE), HINDUPUR
I.A.446/2022 IN M.V.O.P.5/2019
Between:
Dasari Ramana and others ...Petitioners
V/s
M.V.Sai Sagar and others ...Respondents
To:
Respondent No.2:
N.Krishnam Raju, car driver, S/o N.Ramaiah, D.No.1-907, 2nd ward, A.Narayanapuram, Anantapur Town and District.

నోటీసు సమ్మన్లు టు రెస్పాండెంట్ నెం:2

మీపై పై నెంబర్ ఆక్సిడెంట్ కేసులో వాదులు మీ మీద పరిహారం కొరకు గౌరవ న్యాయస్థానంలో కేసు ఉండటం వల్ల, స్వతహాగా గానీ, ప్లీడర్ ద్వార గానీ సంజాయిషి చెప్పుటకు 30-01-2023వ తేదినా ఉదయం 10:30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు హాజరై, దస్తావేజులు దాఖలు చేసి, జవాబు దాఖలు చేయవలెను. పై చెప్పబడిన తేదిన మీరు హాజరు కాకుండా తప్పినా యెడల మీ పరోక్షం నందు పై కేసు తీర్మంచడమగును తెలియజేయడం అయినది.

(By order of Court)

కె.సుదర్శన్
పిటిషనర్స్ తరుపు న్యాయవాది
హిందూపురం.

తెలుగు ప్రజల ఆణిముత్యం యోగి వేమన

అనంతపురం కార్పొరేషన్ : తెలుగు ప్రజల ఆణిముత్యం యోగి వేమన అని.. ఆయన పద్యాలు తెలియని తెలుగువారు ఎవ్వరూ ఉండరని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. గురువారం యోగి వేమన జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మేయర్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మిలతో కలసి వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సామాన్యులకు అర్థమయ్యేలా పద్యాలు రాసిన ఘనత యోగి వేమనకే దక్కుతుందన్నారు. వేమన పద్యాలను పిల్లలకు చిన్నతనంలోనే నేర్పిస్తే వారిలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. వేమన సమాధి మన జిల్లాలో ఉండటం మన అదృష్టమని కొనియాడారు. నేటి తరానికి వేమన పద్యాలు తెలియచేయడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అవుతుందన్నారు. అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్ రెడ్డి, ఇషాక్, శ్రీనివాసులు, ఎస్ఈ నాగమోహన్, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎంహెచ్ఒ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఒటిపిఆర్ఐలో..

యోగి వేమన సాహిత్యం, పద్యాలు సమాజ చైతన్యానికి దోహదపడ్డాయని జేఎన్టీయూ అనుబంధ ఒటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఒటిపిఆర్ఐ కళాశాలలో యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతి తెచ్చిన విశ్వకవి యోగివేమన అని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య విజయకుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జేఎన్టీయూ పరిపాలన భవనంలో యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. వేమన చిత్రపటానికి రెక్టార్ ఆచార్య విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్‌తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉపకులపతి ఓఎస్‌డి ఆచార్య దేవన్న, డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.సుజాత, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య భవాని, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠకులు మనోహర్, జయరాం, ఎల్లప్ప, రామకృష్ణ, సంగప్ప, లక్ష్మణ్ సంజీవ పాల్గొన్నారు.

పుట్లూరు : కడవకల్లు జడ్‌పిహెచ్ స్కూల్లో యోగివేమన జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్లూరు : యోగి వేమన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. బిజెపి మండల అధ్యక్షుడు కుంద శ్రీనివాసుల రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాగేని రామాంజి యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రామ్మోహన్, ఉపాధ్యక్షుడు ముిలి సూర్యనారాయణ రెడ్డి, జానపద కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి గాంధీ, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : వేమన ఫౌండేషన్, ఎస్-ఎస్‌బిఎన్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో వేమన జయంతి సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో ప్రిన్సిపల్ ప్రభాకరరాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి, విశిష్ట అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్.రెడ్డి హాజరై మాట్లాడారు. కళాశాల అధ్యక్షులు పివి రమణారెడ్డి, కార్యదర్శి నిర్మలమ్మ, సామాజిక కార్యకర్త కెవి రమణ, వేమన ఫౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, తెలుగు శాఖ విభాగాధిపతి డా.నగరూరు రసూల్ వేమన విశిష్టత గురించి ప్రసంగించారు.

యువకునిపై దాడి

గుత్తి : మండలంలోని బాచుపల్లి గ్రామంలో గురువారం రెండు కుటుంబాలు చిన్నపాటి విషయానికి తగాదాపడ్డారు. చిన్న పుల్లయ్య అనే యువకుడిపై లక్ష్మన్న అనే వ్యక్తి రాతితో దాడికి పాల్పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ చిన్న పుల్లయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

గడ్డివాములు దగ్ధం

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో ముత్తప్ప అనే రైతు ఇంటి వద్ద ఉన్న రెండు గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి నిప్పు అంటించడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. రూ.లక్ష దాకా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే గ్రామంలో రెండు రోజుల క్రితం మోటార్ సైకిల్‌కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎసి గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

ఉరవకొండ : రైతుల సౌకర్యార్థం ఉరవకొండ నియోజకవర్గంలో ఎసి గిడ్డంగులు ఏర్పాటు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది ఎకరాలలో రైతులు మిర్చి పంటతో పాటు వివిధ రకాల పంటలు సాగు చేశారన్నారు. సాగు చేసిన మిర్చి పంటల నిలువ చేసుకోవడానికి ఏసీ గిడ్డంగులు లేకపోవడంతో కర్ణాటక రాష్ట్రంలోని దూర ప్రాంతాలకు వెళ్లి పంట నిలువ చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఉరవకొండ ప్రాంతంలోనే రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా మార్కెట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు.

సమగ్ర భూ సర్వే తీరు పరిశీలన

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే తీరును నగర మేయర్ మహమ్మద్ వసీం మున్సిపల్ ఆర్‌డి పివివిఎస్ మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్ రెడ్డి, వాసంతి లతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దిష్ట గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భూసమస్యల శాశ్వత పరిష్కారానికే సమగ్ర భూ సర్వే ప్రక్రియకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఎవ్వరూ సరైన రికార్డులు లేవని భూములను నష్టపోకూడదన్నదే వైసిపి విధానమన్నారు. భూ సర్వే వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, శ్రీనివాసులు, అనిల్‌కుమార్ రెడ్డి, ఇషాక్, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

గుమ్మగట్టలో రహదారి భద్రతా వారోత్సవాలు

రాయదుర్గం : గుమ్మగట్ట మండల కేంద్రంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను మోటార్ వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగివుండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునీత పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం తనిఖీ

పుట్లూరు : మండల కేంద్రంలోని సచివాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంపీడీవో యోగానందరెడ్డి గురువారం పరిశీలించారు. సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆధార్ నమోదు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

రాయదుర్గం : విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేది హిందూపురం నుండి ఫిబ్రవరి 4వ తేది ఇచ్చాపురం వరకు చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు అంజి, ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా అధ్యక్షులు బంగి శివ, ఎఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కుమార్ నాయక్, కోట్రేష్ మాట్లాడారు. ఈనెల 20వ తేదీన హిందూపురంలో బస్సు యాత్ర ప్రారంభమై అనంతపురం మీదుగా .21వ తేదీన గుత్తి పట్టణానికి బస్సుయాత్ర చేరుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, విశాఖను రైల్వే జోన్‌గా ప్రకటించాలని, అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని, వైద్య విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బస్సుయాత్ర చేపట్టామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు బస్సుయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రూ.1.80 లక్షలతో ఇళ్లెలా నిర్మిస్తారు..?

శింగనమల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రూ.1.80 లక్షలతో లబ్ధిదారులు జగనన్న గృహాలను ఎలా నిర్మించుకుంటారని సిపిఐ నాయకులు ప్రశ్నించారు. గురువారం శింగనమల మండల కేంద్రంలోని జగనన్న ఇళ్ల నిర్మాణాలపై సిపిఐ నాయకులు ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. వారి సాధక బాధలను తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం ఇళ్ల కేటాయింపుల్లో పూర్తిగా విఫలమైందన్నారు. సాక్షాత్తు మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేసినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల సమస్యలపై సంతకాల సేకరణ, సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతామన్నారు. ఫిబ్రవరి 22వ తేదీ విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాము, తదితరులు పాల్గొన్నారు

వైద్యశిబిరానికి స్పందన

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. రైల్వే సీనియర్ డీజల్ మెకానికల్ ఇంజినీర్ యు.రమేష్ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్య నిపుణులు రైల్వే అధికారులు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సి జనరల్ మంజునాథ్, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

'అనంత సంకల్పం'తో విద్యార్థులకు రాచబాట

బ్రహ్మసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం చేపట్టిన అనంత సంకల్పం కార్యక్రమంతో విద్యార్థులకు రాచబాట తప్పనిసరి అని ఎంపీడీవో వెంకట నాయుడు, ఎంఇఒ ఓబుళపతి అన్నారు. గురువారం బ్రహ్మసముద్రం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న అనంత సంకల్పం కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థీ ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మూలింటి మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం : ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వీరబ్బాయి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, డిపిఎం డాక్టర్ చేన్నకేశవులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మోసెస్ ప్రభాకర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ కిషోర్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు జిల్లా వైద్యాధికారి వీరబ్బాయికి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం జెఎసి గౌరవాధ్యక్షులు శ్రీధర్‌బాబు, అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జయవర్ధన్, వేణుగోపాల్, మహేష్, ప్రేమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.